https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శుక్రవారం/డిసెంబర్/16/2022
https://vijayamdaily.com

# 'పాలేరు' షర్మిళ పోటీ..?

2లో..

## రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం..?



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ వైఎస్ షర్మిళ పాలేరు నియోజకవర్గం పై గురిపెట్టారు..ఆమె పాలేరు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేసుకునే పనిలో నిమగ్నమైయ్యారు. అందుకు గాను స్వంత నివాస ఇంటిని ఏర్పాటు చేసుకునే పనిలో పడ్డారు. అందుకు గాను త్వరలోనే నివాస గ్రుహ నిర్మాణానికి భూమి పూజ చేసేందుకు సిద్ధమైయ్యారు. (కూసుమంచి-విజయంన్యూస్)





- అందుకు సిద్ధమైన షర్మిళ, వైఎస్ఆర్ టీపీ నాయకులు
- స్వంత నివాసం ఏర్పాటు
- ఈనెల 16న భూమిపూజ చేయనున్న షర్మిళ
- ఆసక్తిగా మారనున్న పాలేరు రాజకీయాలు

### మావోయిస్టు రహిత తెలంగాణే
## పోలీసుల లక్ష్యం

- డీజీపీ ఎం.మహేందర్ రెడ్డి
- కొత్తగూడెం,ములుగు జిల్లాల పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం(విజయం న్యూస్)-
మావోయిస్టు రహిత తెలంగాణే పోలీసుల లక్ష్యమని డీజీపీ ఎం.మహేందర్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్,హేమచంద్రాపురంలో అదేవిధంగా ములుగు జిల్లాల పోలీస్ అధికారులతో

మిగతా 2లో..

### తెలంగాణాపై కేంద్రం
## వివక్ష

-శీతల గిడ్డంగుల నిర్మాణంలోనూ వివక్షే
-5ఏళ్లలో తెలంగాణాకు ఇచ్చింది కేవలం రూ.53.33 కోట్లే
-గుజరాత్‌కు ఏకంగా రూ.364.67 కోట్లు
-2019-20, 2021-22లో కేటాయింపులు నిల్
-శీతల గిడ్డంగుల నిర్మాణంపై
ఎంపీ నామకేంద్రానికి లిఖితపూర్వక ప్రశ్న



2లో..

## విద్యార్థిగా మారిన
# కలెక్టర్ వి.పి.గౌతమ్

-మనఊరు మనబడి పనులు త్వరితగతిగా పూర్తిచేయాలి
-పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



ఖమ్మం, డిసెంబర్ 15(విజయంన్యూస్): చైతన్య సారధి ట్రస్ట్ ద్వారా కొణిజెర్ల మండలం పెద్దగోపతి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ లో పదో తరగతి చదువుతున్న వాసిరెడ్డి ఉనికి తాను పొదుపుచేసుకున్న డబ్బుతో ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుచేసి, ల్యాబ్ టీచర్ తో నిర్వహణ

మిగతా 2లో..

# 'పాలేరు' షర్మిళ పోటీ..?

**(కూసుమంచి-విజయంన్యూస్)**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ వైఎస్ షర్మిళ పాలేరు నియోజకవర్గం పై గురిపెట్టారు..ఆమె పాలేరు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేసుకునే పనిలో నిమగ్నమైయ్యారు. అందుకు గాను స్వంత నివాస ఇంటిని ఏర్పాటు చేసుకునే పనిలో పడ్డారు. అందుకు గాను త్వరలోనే నివాస గ్రుహ నిర్మాణానికి భూమి పూజ చేసేందుకు సిద్దమైయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ వైఎస్ షర్మిళ తన తండ్రి చనిపోయిన తరువాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జైలుకు వెళ్లిన తరువాత వైసీపీ పార్టీ బాధ్యతలను భుజాన వేసుకుని పాదయాత్ర చేస్తూ ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి పార్టీని ముందుకు తీసుకెళ్లారు. జగన్ మోహన్ రెడ్డి సీఎం అయ్యేందుకు అమె తన చాయశక్తుల పనిచేశారు. ప్రభుత్వం వచ్చిన తరువాత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రి పదవి ఖాయమని అందరు భావించారు. ఏం జరిగిందేమో కానీ సీఎం జగన్ షర్మిళను పట్టించుకోను కూడా పట్టించుకోలేదు. దీంతో ఆమె తన తండ్రి ప్రాతినిధ్యం వహించిన హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా నూతన పార్టీని ఏర్పాటు చేయాలని షర్మిళ నిర్ణయించారు. ఈ మేరకు గత ఏడాదిన్నర క్రితం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వేదికగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ను ప్రకటించి, అవిష్కరించారు. నూతన పార్టీని ఏర్పాటు చేసిన ఆమె హైదరాబాద్ లోటస్ పాండ్ రాష్ట్ర కార్యాలయంను ఏర్పాటు చేసుకుని, అక్కడ పార్టీ జెండాను అవిష్కరించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారు. మొదటిలో ఆ పార్టీకి అద్భుతమైన స్పందన వచ్చినప్పటికి ఆ తరువాత కొంత నాయకత్వ బలం తగ్గింది. దీంతో షర్మిళ పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి పాదయాత్రకు శ్రీకారం చుట్టింది. అన్ని జిల్లాలో పర్యటిస్తున్న షర్మిళ ఉన్నట్లుండి ఖమ్మం జిల్లాలో అశ్చర్యకరమైన ప్రకటన చేసింది.

**'పాలేరు'లో పోటీకి సై అన్న షర్మిళ**

ఖమ్మం జిల్లాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో వైఎస్ షర్మిళ పాలేరు నియోజకవర్గంలో అనూహ్య స్పందన లభించింది. అడుగడుగున నిరాజనాలు పలుకుతున్న జనంను చూసి షర్మిళ మంత్రముగ్దురాలైంది. దీంతో ఒక గ్రామంలో పాలేరు నుంచి పోటీ చేయాలని ఓ కార్యకర్త అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన షర్మిళ తన అభిమానుల్లో నూతన ఉత్తేజాన్ని తీసుకొచ్చింది. పాలేరు నియోజకవర్గం నుంచి కచ్చితంగా పోటీ చేస్తానని ప్రకటించారు. దీంతో పాలేరు నియోజకవర్గ పార్టీ శ్రేణులకు వేయ్యి ఏనుగుల బలం వచ్చినట్లైంది.. కార్యకర్తలు, నాయకులు సంబరాలు చేశారు. అయితే కొందరిలో అనుమానం కూడా ఉండేది. ఆమె పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తారా..? ఇదంతా ఉత్తిదే అనే ప్రచారం జరిగింది. ఈ సమాచారం ఆమె వద్దకు చేరిందేమో..? కానీ ఆమె ఆ ప్రచారానికి చెక్ పెట్టేందుకు యోచన చేశారు. అంతే కాకుండా స్థానికంగా ఉండాలని, తద్వారానే ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే అవకాశం ఉంటుందని ఆమె భావించింది. దీంతో కూసుమంచి మండల కేంద్రంగా ఇంటిని లేదా ఖాళీ స్థలాన్ని పరిశీలించాలని షర్మిళ పార్టీ నాయకులకు సూచించారు. దీంతో షర్మిళ ఆదేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు లక్కినేని సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వైవీడీ రెడ్డి భవన నిర్మాణం కోసం కావాల్సిన స్థలాన్ని కొనుగోలు చేసేందుకు చాలా ఖాళీ స్థలాలను పరిశీలించారు. చివరి ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి సమీపంలో ఓ ఖాళీ స్థలాన్ని ఆమె కొనుగోలు చేశారు.

**ఈనెల 16న నూతన ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన**

వైఎస్ షర్మిళ పాలేరు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు గాను ఇక్కడే ఉండి స్థానికంగా నివాసం ఉంటూ రాజకీయం చేయాలని భావించిన వైఎస్ షర్మిళ నూతన స్థలాన్ని కొనుగోలు చేశారు. అందులో భాగంగానే ఈ నెల 16న భవన నిర్మాణానికి భూమి పూజ చేయాలని వైఎస్ఆర్ టీపీ నాయకులు నిర్ణయించారు. కాగా ఈ భూమి పూజ కార్యక్రమానికి వైఎస్ఆర్ టీపీ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిళ చేతుల మీదగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ టీపీ పార్టీ నాయకులు, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్, పాలేరు నియోజకవర్గ పార్టీ నాయకులు పిలుపునిస్తున్నారు.

**రాజకీయం రసవత్తరంగా మారే అవకాశం ఉందా..?**

పాలేరు నియోజకవర్గంలో వైఎస్ షర్మిళ పోటీ చేసే పరిస్థితి వస్తే తెలంగాణ రాష్ట్రంలోనే సంచలనంగా మారే నియోజకవర్గం పాలేరు అయ్యే అవకాశం ఉంది. అంతే కాకుండా అత్యంత కాస్ట్ ఎన్నిక కూడా పాలేరు నియోజకవర్గంలో జరిగే అవకాశం ఉంది.. ఒక వైపు ప్రస్తుత ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, మాజీ మంత్రి, అభివద్ధి ప్రధాత తుమ్మల నాగేశ్వరరావు టీఆర్ఎస్ టిక్కెట్ కావాలని పోటీ పడే అవకాశం ఉన్నట్లుగా కనిపిస్తుండగా, మరో వైపు వైఎస్ షర్మిళ వైఎస్ఆర్ టీపీ పార్టీ నుంచి పోటీ చేసే అవకాశం ఉండటంతో అసక్తిగా మారే అవకాశం ఉంది. మొత్తానికి షర్మిళ పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నాని చెప్పినప్పుడే కొందరు నాయకుల పీటలు కదిలినట్లు తెలుస్తోంది. చూద్దాం రాబోయే రోజుల్లో ఎలాంటి పరిస్థితి ఉంటుందో..?

# మావోయిస్టు రహిత తెలంగాణే పోలీసుల లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు . హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రపురం చేరుకున్న డీజీపీ ని జిల్లా ఎస్పీ డా.వినీత్.జి పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు.అనంతరం గౌరవ వందనాన్ని స్వీకరించిన డిజిపి నూతనంగా తయారుచేసిన క్రీడా మైదానం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.డీజీపీ తో పాటు అడిషనల్ డీజీపీ గ్రేహౌండ్స్ శ్రీనివాస రెడ్డి,నార్త్ జోన్ అడిషనల్ డిజిపి నాగిరెడ్డి ,సీఆర్పీఎఫ్ సౌత్ సెక్టార్ ఐజీ మహేష్ చంద్ర లడ్డా ,ఎస్ఐబి ఆపరేషన్స్ చీఫ్ ప్రభాకర్ రావు లు ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. ఈ సమీక్షా సమావేశంలో డిజిపి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మావోయిస్టు రహిత రాష్ట్రంగా మార్చడమే రాష్ట్ర పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు.ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ములుగు జిల్లాల పోలీసు అధికారుల పనితీరు ప్రశంసనీయమని అన్నారు.తెలంగాణ-చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దుల్లో పనిచేసే పోలీస్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, అక్కడ ప్రజల సహకారంతో మావోయిస్టు వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.సిఆర్పిఎఫ్ పోలీసులతో సమన్వయం పాటిస్తూ అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టుల కదలికలపై సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తెలంగాణలోకి నిషేధిత మావోయిస్టులు ప్రవేశించకుండా అరికట్టడంలో ఈ రెండు జిల్లాల పోలీస్ అధికారులు సిబ్బంది సఫలీకృతం అవుతున్నారని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మారుమూల గ్రామాల ప్రజలకు కూడా అందే విధంగా విద్య, వైద్య, రోడ్లు వంటి కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసే విధంగా పోలీసులు ముందుకు వెళుతున్నారని తెలిపారు.నేర రహిత తెలంగాణ సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 10 లక్షల సీసీ కెమెరాలను అనుసంధానం చేస్తూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని,తద్వారా నేరాలను అదుపు చేయడం నేరస్తులను త్వరితగతిన పట్టుకోవడం పోలీసులకు సులభంగా మారిందన్నారు. నేర రహిత సమాజాన్ని నిర్మించి రాష్ట్రానికి ఇతర దేశాల నుంచి అత్యధిక పెట్టుబడులను, అంతర్జాతీయ కంపెనీలను సాధించి మన భావితరాలకు ఉద్యోగావకాశాలను,ఆదాయ వనరులు కల్పించి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపడంలో పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. అనంతరం ఇరు జిల్లాలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.తెలంగాణ పోలీసులు సాధిస్తున్న విజయాలతో దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచామని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్.జి , ములుగు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, కొత్తగూడెం ఓఎస్డీ సాయి మనోహర్,ములుగు ఓఎస్డీ గౌస్ అలాం ,అడిషనల్ ఎస్పీ శోభన్ కుమార్,భద్రాచలం ఏఎస్పీ రోహిత్ రాజు ,ములుగు ఏఎస్పీ అశోక్ కుమార్ ,ఏటూరు నాగారం ఏఎస్పీ సుధీర్.కె.కేకర్ , సీఆర్పీఎఫ్ కమాండెంట్లు ప్రశాంత్ ధర్,సంజీవ్ కుమార్,6వ టీఎస్ఎస్పీ బెటాలియన్ కమాండెంట్ రమణా రెడ్డి,డిఎస్పీలు వెంకటేశ్వర బాబు,రమణ మూర్తి,సత్యనారాయణ, జిల్లాలోని ఇతర పోలీసు అధికారులు, రెండు జిల్లాల స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు



# తెలంగాణా పై కేంద్రం వివక్ష

**ఖమ్మంప్రతినిధి,డిసెంబర్ 15(విజయంన్యూస్):**
శీతల గిడ్డంగుల నిర్మాణం, నిర్వహణలోనూ తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్షతను చూపిస్తుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో ఎన్ని శీతల గిడ్డంగులున్నాయి? వాటి సామర్థ్యం ఎంత? కొత్తగా ప్రతిపాదనలు, నిధులు వివరాలు ఇవ్వాలని ఎంపీ నామ కేంద్ర ప్రభుత్వాన్ని లిఖిత పూర్వకంగా కోరారు. తెలంగాణలో శీతల గిడ్డంగుల నిర్మాణం విషయంలోను, వాటికి నిధుల విడుదలలో ఎందుకీ వివక్ష అని కేంద్రాన్ని నిలదీశారు. 2019-20. 2021 - 22 ఆర్థిక సంవత్సరాల్లో తెలంగాణలో శీతల గిడ్డంగుల కోసం మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టీకల్చర్ (ఎంఐడిహెచ్) పథకం కింద ఒక్క పైసా విడుదల చేయలేదన్నారు. దీన్ని వివక్ష అనక ఏమనాలని నామ ప్రశ్నించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలతో పోల్చి చూస్తే తెలంగాణకు మరి అన్యాయంగా కేటాయింపులు ఉన్నాయని అన్నారు. గుజరాత్ కు గత అయిదేళ్లలో రూ.364.67 కోట్లు కేటాయించారని అన్నారు. తెలంగాణకు అయిదేళ్లలో కేవలం 53.33 కోట్లు మాత్రమే కేటాయించడం పట్ల నామ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 2021-22లో దేశంలో శీతల గిడ్డంగుల కోసం రూ.709.67 కోట్లు విడుదల చేసి, తెలంగాణకు మాత్రం ఒక్క పైసా ఇవ్వకుండా వివక్షత చూపించారని అన్నారు.అలాగే 2019-20 లో దేశంలో గిడ్డంగులకు రూ.1105.79 కోట్లు విడుదల చేశారని, తెలంగాణకు మాత్రం పైసా ఇవ్వలేదన్నారు. తెలంగాణలో ప్రస్తుతం 74 శీతల గిడ్డంగులు ఉన్నాయన్నారు. కొత్త శీతల గిడ్డంగులకు నిర్మాణానికి కేంద్రం రూపొందించిన ప్రతిపాదనలు కావాలని అడిగితే వాటి వివరాలు కూడా ఇవ్వలేదన్నారు. తెలంగాణలో ఏడాది కేడాది పంటలు సాగు విస్తీర్ణం పెరుగుతుందని, ఈ ఒక్క ఏడాది దాదాపు 1 కోటీ 65 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేశారన్నారు.68 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, ఉద్యానవన పంటలు దాచుకునే విషయంలో అన్నదాతల ఇబ్బందులను గుర్తించి, కొత్త శీతల గిడ్డంగులు నిర్మించి, రైతులను ఆదుకోవాలని నామ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ సమాధానం ఇస్తూ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు సహా దేశ వ్యాప్తంగా 382.24 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 8398 కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయని చెప్పారు. కేంద్ర పథకం కింద శీతల గిడ్డంగుల ఏర్పాటుతో పాటు వివిధ ఉద్యానవన కార్యకలాపాలకు ఆర్థిక సాయం చేయడం జరుగుతుందన్నారు

# విద్యార్థిగా మారిన కలెక్టర్ వి.పి.గౌతమ్



(మొదటిపేజీ తరువాయి)

చేయించడం అభినందనీయమని అన్నారు. పోటీ ప్రపంచంలో కంప్యూటర్ అన్ని రంగాలను శాసిస్తున్నదని, కంప్యూటర్ పరిజ్ఞానంతోనే అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అన్నారు. కంప్యూటర్ తరగతి నిర్వహించాలని ఆయన అన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం గురించి ప్రశ్నలు వేసి, సమాధానం రాబట్టారు. బిల్ గేట్స్ చిన్నతనంలో తన పాఠశాలలో ఉన్న ఒకే ఒక్క కంప్యూటర్ ని సద్వినియోగం చేసుకొని, ప్రపంచంలో గొప్ప ప్రొగ్రామర్ గా, ధనవంతునిగా మారిన ఉదాహరణను విద్యార్థులకు ఉదహరించారు. ఇష్టంగా, పట్టుదలతో అభ్యాసన చేయాలని, అప్పుడే రాణించగలుగుతామని అన్నారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ల్యాబ్ ప్రదాత ఉనికి, శిక్షణలో ఉన్నతంగా రాణించిన విద్యార్థికి ల్యాప్ టాప్ బహూకరించనున్నట్లు ప్రకటించారు. అనంతరం 6వ తరగతి గదిలో విద్యార్థులకు తొలిమెట్టు కార్యక్రమ ప్రగతిని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు పదాలు పలకడం, అక్షరాల తేడాను గుర్తించడం అడిగి తెలుసుకున్నారు. కష్టమైన పదాలు, పదాల కూర్పుపై శిక్షణ ఇవ్వాలన్నారు. పాఠశాలలో రూ. 12.76 లక్షలతో చేపడుతున్న మన ఊరు-మన బడి పనుల పురోగతిని పరిశీలించారు. మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ తన పర్యటన సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా ఇంచార్జ్ విద్యాధికారి ఎస్. సత్యనారాయణ, టీఎస్ఇడబ్ల్యుఐడిసి ఇఇ నాగశేషు, డిఇ వైకుంఠాచారి, మండల విద్యాధికారి శ్యామ్ సన్, ఎస్ఓ రామకృష్ణ, ఏఎంఓ రవి కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, మండల తహసీల్దార్ సైదులు, సర్పంచ్ డానియల్, ఎంపిటిసి రమాదేవి, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఖమ్మం అంటే పోరాటాల గుమ్మం

### "గ్రామీణ పేదల సంఘం" ఉమ్మడి ఖమ్మం జిల్లా 6వ మహాసభలు సందర్భంగా మాట్లాడిన వక్తులు



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

కొత్త కలెక్టరేట్ ఆఫీస్ సమీపంలో వెలుగుమట్ల గ్రామం వినోబా నవోదయ కాలనీ లో గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా 6వ మహాసభలు సందర్భంగా వినోబా నవోదయ కాలనీలో జెండాను ఎగరవేసి బహిరంగ సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామీణ పేదల సంఘం జిల్లా కమిటీ సభ్యులు కల్తీ ఎర్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో వక్తలు మాట్లాడుతూ ప్రజల కోసం నిలబడి ప్రజల సమస్యలపై పోరాడే"గ్రామీణ పేదల సంఘం" ఉద్యమాలు అంటే ఖమ్మం పోరాటాల గుమ్మమని, ఈ బహిరంగ సభ చరిత్రలో ఒక మైలు రాయిగా నిలబడాలని అన్నారు. సుమారుగా ఉమ్మడి జిల్లా నుండి ఆరువేల మంది ప్రజలు పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేశారు. ప్రభుత్వాలు వేసిన ఎంగిలి మెతుకులకు ఆశపడి మన జీవితాలను మనమే ఆగం చేసుకోకూడదని, అలాగే ఈ ప్రభుత్వాలు పేదలను బిచ్చగాళ్లుల చూస్తున్నారని, కావున దీనిని ప్రజలందరూ గమనించాలని కోరారు. మనం వాళ్ళ కింద బానిసల బతుకునంత కాలం వారు ఇలాగనే మనలను అనగా తొక్కుతారని ఇప్పటికైనా కళ్ళు తెరిచి తిరగబడాలని పిలుపునిచ్చారు. అధికారులు పాలకవర్గాలంతా ఒకటే ప్రజలను అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నారని, దున్నేవాడికే భూమి అని , మన సమస్యలను మనమే పరిష్కరించుకోవాలన్నారు. ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ పోయినప్పుడే మన జీవితాలు మారుతాయని కనుక ఈ దోపిడీ దారులు సమాజం పోవాలంటే నవ సమాజాన్ని సృష్టించుకోవాలని సూచించారు. ఎప్పటికైనా ఎన్నడికైనా ఈ ఎర్ర జెండా కిందనే మన బతుకులు మారి బంగారు భవిష్యత్తుకు దారులు తీస్తాయని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటాల స్ఫూర్తితో ఉద్యమించాలని దేశం విప్లవం కోసం ఎదురుచూస్తుందని ఆ విప్లమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ముందడుగు నడవాలని ఉద్యమ స్ఫూర్తితో పిలుపునిచ్చారు. భూ సంస్కరణ చట్టలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా అనుసరిస్తున్నారని రైతులకు, పేద ప్రజలకు అడవి హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వమని న్యాయస్థానాలు చెబుతుంటే ఇవ్వకుండా పైగా వారిపై దాడులు చేయించి ఫారెస్ట్ అధికారులు మరియు పోడు భూముల రైతుల మధ్య అగ్గి రాజేసి వివాదాలకు దారితీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల భూములు లాక్కోవడం వారిపై దాడులు చేయించడం శోచనీయమన్నారు. ఈ ప్రభుత్వాలు గొర్రెలు,మేకలు , బర్రెలు ఇస్తే సరిపోతుందా పేదలు, రైతుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ యస్. జతిన్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదరి డి. విజయేందర్ రావు, గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ యర్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నెబోయిన వెంకటాద్రి , రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలెబోయిన ముత్తయ్య, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బాణాల లక్ష్మణాచారి, గ్రామీణ పేదల సంఘం జిల్లా కన్వీనర్ కల్తీ రామచంద్రయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ షేక్ సోందుమియా, ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్తీ లెనిన్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నవోదయ కళాకారులు విప్లవ గేయాలు,కోలాట బృందంతో విన్నూతనంగా ఆకట్టుకున్నారు. ఇంకా ఈ మహాసభలో ప్రజలు కార్యకర్తలు,అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలి :దొండపాటి

**ఏన్కూర్, డిసెంబర్ 15 విజయం న్యూస్:**



లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి మిర్చి పంట సాగు చేసుకున్న రైతులు తామర పురుగు ఎర్ర నల్లి వైరస్ రావడంతో మిర్చి పంట పూర్తిగా నష్టం జరిగిన రైతులకి ఎకరానికి లక్ష రూపాయలు పరిహారం ప్రభుత్వం నుండి అందించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగర్లమూడి రంజిత్ కుమార్ జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు అమరనేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం ఏనుకూరు మండలం రేపల్లెవాడ గ్రామంలో తామర పురుగు ఎర్రవెల్లి వైరస్ తో నష్టపోయిన మిర్చి పంటలను సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించినారు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చిన సమయంలో తామర పురుగు ఎర్రమల్లి వైరస్ రావడం గత మూడు సంవత్సరాల నుంచి మిర్చి వగైరా పంటలపై తీవ్ర ప్రభావం ఉండటం వల్ల రైతులు వ్యవసాయం నుండి దూరమయ్యే ప్రమాదం ఏర్పడదని వారు ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు బంధు పేరుతో పంటల బీమా పథకాన్ని అని గాలి వదిలేసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు రైతు భీమా వలె పంటల భీమా పథకాన్ని ఏర్పాటు చేసి అమలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లకు వారు డిమాండ్ చేశారు రైతు ప్రభుత్వలని గొప్పలు చెప్పుకునే పాలకులు వ్యవసాయాలను కాపాడుకోవాల్సిన ప్రణాళికలు ప్రభుత్వాలు దగ్గర లేవని వారు ఆరోపించారు ఇప్పటికే వ్యవసాయ సబ్సిడీలను ఎత్తివేసి ప్రచార పథకాలతో కాలాన్ని గడిపేస్తున్నారని వారు ఆవేద వ్యక్తం చేశారు రానున్న కాలంలో రైతులను చైతన్యపరిచి రైతు బీమా అవ్వాలి పంటల భీమా ఏర్పాటు చేసే అమలు చేసే వరకు గ్రామ గ్రామాన రైతుల ఆందోళన కొనసాగిస్తామని ప్రభుత్వాలకు వారి హెచ్చరించారు వీరితోపాటు రైతు సంఘం సిపి ఐ నాయకులు మేడ భూషయ్య మాదినే రమేష కొమ్మినేని నరసరావు మాదినేని వెంకన్న తాళ్లూరు రమణారావు జరుకుల రమణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగాలి

### - ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలి
### కొణిజర్ల ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన పాఠశాలలను పరిశీలించిన కలెక్టర్



**ఖమ్మం(కొణిజర్ల), డిసెంబర్ 15(విజయంన్యూస్):**

తొలిమెట్టు ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ కొణిజేర్ల మండలం గుబ్బకుర్తి గ్రామ పంచాయతీ లల్లోరిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, తీగలబంజర లోని మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలల్లో తొలిమెట్టు అమలు, విద్యార్థుల ప్రగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. 3వ, 5వ తరగతి విద్యార్థులను కలెక్టర్ ప్రశ్నలు అడగడం, అభ్యాసన చేయించడం ద్వారా పరిశీలించారు. సరళ పదాలు చదవడం, కూడికలు చేయడంలో ప్రగతిని పరిశీలించారు. పదాలు ఎలా చదువుతుంది, కూడికలు ఏ విధంగా చేస్తుంది విద్యార్థులతో చెప్పించారు. తొలిమెట్టు నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహించి, 20, డిసెంబర్ లోగా నవంబర్ మాసాంతానికి నిర్దేశించిన లక్ష్యాలు వంద శాతం సాధించాలని కలెక్టర్ అన్నారు. ఇంగ్లీష్, తెలుగు చదవడంలో ఇంకనూ వెనుకబడి వుండడంపై, మండల విద్యాధికారి ని ప్రత్యేక దృష్టి పెట్టి పర్యవేక్షణ చేయాలని, ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యం మేరకు ప్రగతి సాధించాలని అన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా మండల విద్యాధికారి శ్యామ్ సన్, ఏఎంఓ రవికుమార్, ప్రధానోపాధ్యాయులు పద్మావతి, మండల తహసీల్దార్ సైదులు, టీఎస్ఇ డబ్ల్యుఐడిసి డిఇ వైకుంఠాచారి, ఉపాధ్యాయులు, అధికారులు ఉన్నారు.

## మౌలిక వసతులు కల్పన ప్రభుత్వ లక్ష్యం

### -జడ్పిటిసి బాదావత్ బుజ్జి



**ఏన్కూర్, డిసెంబర్ 15 విజయం న్యూస్:**

గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏన్కూరు జడ్పిటిసి బాదా వత్ బుజ్జి అన్నారు. గురువారం మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండ లో జడ్పిటిసి నిధుల కింద పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతుల గదుల నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని విద్య వైద్యం వ్యవసాయం తదితర రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆర్ ఎం వరలక్ష్మి సర్పంచ్ గుగులోత్ ప్రసాద్ ఎంపీటీసీ సరోజిని ఉప సర్పంచ్ చిన్ని ఎం డి ఓ అశోక్ ఎంఈఓ జయరాజు పంచాయతీ కార్యదర్శి గోపి గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులు పడుతున్న ఇబ్బందులను పై అధికారుల దృష్టికి చేరవేసిన సర్పంచ్ మర్రి

**అశ్వాపురం డిసెంబర్ 15 (విజయం న్యూస్)**



అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలో నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్య లను ఉన్నత అధికారులకు తెలియచేసిన మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి. రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని ఉన్నత అధికారులను సర్పంచ్ మరి మల్లారెడ్డి కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడ వరపు సుధీర్,రైతులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్యే రేగాకు -ఆర్ అండ్ బి అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ మర్రి మల్లారెడ్డి.

**అశ్వాపురం, డిసెంబర్ 15,(విజయం న్యూస్)**



మండలంలోని మణుగూరు కొత్తగూడెం ప్రధాన రహదారి మొండికుంట గ్రామంలోని మెయిన్ రోడ్డు అధిక వర్షాలతో రోడ్డు గుంతలు పడి వాహన దారులకు, గ్రామ ప్రజలకు ఇబ్బందులకు గురి అవుతూ తరచూ ప్రమాదాలకు గురి అవుతున్నాయని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగ కాంతారావు దృష్టి కి తీసుకెళ్లిన మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రేగ ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి మెయిన్ రోడ్డు, కొత్త గ్రామ పంచాయతీ రోడ్డు నుండి పాత గ్రామ పంచాయతీ త్రీ ఫేస్ మోటార్ల వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు రూ 27 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే రేగాకు, ఆర్ అండ్ బి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిసిన సర్పంచ్ మర్రి మల్లారెడ్డి.

## ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి బెస్ట్ విషెష్..

### - ప్రముఖ వైద్యులు డాక్టర్ వేము గంగరాజు.

**(ఖమ్మం-విజయంన్యూస్)**



టీయుడబ్ల్యూజేయు(టీజేఎఫ్) యూనియన్ ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధ వారం ఖమ్మంలోని సంకల్ప సి స్టార్ హాస్పిటల్లో ప్రముఖ వైద్యులు డాక్టర్ గంగరాజు హ్యూమానిటీ ఇండియా ట్రస్ట్ సంస్థల ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం జరిగింది.. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి. రమేష్ బాబు ఎస్. కే. జానీపాషా, కోశాధికారి కొరకొప్పుల రాంబాబులకు డాక్టర్ గంగరాజు మరియు ట్రస్ట్ చైర్మన్ బూర సైదారావుగౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించారు...అనంతరం నూతన కార్యవర్గం డాక్టర్ గంగరాజు ను శాలువాతో సత్కరించింది.. ఈ సందర్భంగా డాక్టర్ గ%శీ%గరాజు మాట్లాడుతూ.. నూతన కార్యవర్గం మరెన్నో పదవులను అలంకరించాలని కోరుతూ అభినందనలు తెలిపారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, సయ్యద్ ఇస్మాయిల్, టీ న్యూస్ సాంబశివరావు, ఇతర పెద్దలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు,యూనియన్ నగర ఉపాధ్యక్షులు అశోక చక్రవర్తి, ట్రస్ట్ వాలంటరీలు షేక్ సీన, రహీమ్, ఆసుపత్రి సిబ్బంది వసంతరావు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగాలి

## -కనీసవేతనం 26,000 ఇవ్వాలి. -ఖమ్మంలో కదం తొక్కిన ఆశా వర్కర్లు.

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఆశా వర్కర్ల కు పనులకు అదనపు డబ్బులు చెల్లించాలని మరియు కనీస వేతనం 26,000 అమలు చేయాలని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ఆందోళన చేపట్టారు. ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించి అనంతరం ప్రదర్శనగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్ కళ్యాణ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 6వ తేదీ నుండి ఇంటింటికి తిరిగి లెప్రసీ సర్వే చేయాలని ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది. ఆశా వర్కర్ తోపాటు ఒక వాలంటీర్ మగ వ్యక్తిని పెట్టుకోవాలని చెప్తున్నారు. సర్వేకు డబ్బులెంత ఇస్తారని ఆశాలు అడిగితే అధికారులు డబ్బులేమీ లేవని, మీరు ఉచితంగా సర్వే చేయాలని అంటున్నారు. కష్టం చేయించుకున్న తర్వాత దానికి తగిన పారితోషికాన్ని చెల్లించక పోతే మేము ఎలా బతకాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆశాలు ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. దీంతో పాటు 2023 జనవరి 18 నుండి మళ్ళీ రాష్ట్రంలో కంటి వెలుగు ఉంటుందని ఈ పనికి ఆశాలు సిద్ధం కావాలని చెప్తున్నారు. కానీ ఇచ్చే డబ్బుల గురించి ఏమీ చెప్పటం లేదు. ఈ మధ్య కాలంలో వయో వృద్ధులకు ఎలా సేవలందించాలనే అంశాలపైన ఆశాలకు ట్రైనింగ్ ఇచ్చారు. కానీ టిఎ, డిఎ లు ఇవ్వలేదు. అనేక ఎగ్జామ్స్ జరుగుతున్న సందర్భంగా ఆశాలకు ఆయా సెంటర్ల దగ్గర రోజంతా డ్యూటీలు వేస్తున్నారు. కానీ అదనంగా పారితోషికాలు చెల్లించడం లేదు. ఈ విధంగా ఈ కాలంలో ప్రభుత్వం ఆఈ విధంగా ఈ కాలంలో ప్రభుత్వం ఆశాలతో అనేక పనులు చేయించుకుంటుంది కానీ అదనపు డబ్బులు ప్రభుత్వం



చెల్లించడం లేదు. దీనివల్ల ఆశా వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. అదనపు పనులకు అదనపు పారితోషికాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అన్సైంటిఫిక్ ఆశాలకు ప్రమాదకరమైన స్పూటమి తెమడ డబ్బాలు మోపించే విధానాన్నిరాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక సమస్యలపై డిఎంహెచ్వో డాక్టర్ మాలతీ గారితో చర్చలు జరపడం జరిగింది. పి హెచ్ సి లో ఉండే సౌకర్యాలు ప్రధాన ఆసుపత్రులలో కేటాయించాల్సిన వసతుల గురించి మరియు పెండింగ్ బిల్స్ గురించి చర్చించడం జరిగింది. వారం రోజుల సమస్యలు పరిష్కారం చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.రమ్య ,శీలం నరసింహారావు, సహాయ కార్యదర్శి పి.మోహన్ రావు, జిల్లా ఉపేందర్, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.మంగమ్మ, బి.అమల, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ జిల్లా నాయకులు రాధా, రాణి, జ్యోతి,సునీత, సరోజినీ, కమల, సమాధానం, సిఐటియు మండల కన్వీనర్ లు వెంకన్న, పవన్ పాల్గొన్నారు.

# ఖమ్మం అంటే పోరాటాల గుమ్మం

### "గ్రామీణ పేదల సంఘం" ఉమ్మడి ఖమ్మం జిల్లా 6వ మహాసభలు సందర్భంగా మాట్లాడిన వక్తలు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



కొత్త కలెక్టరేట్ ఆఫీస్ సమీపంలో వెలుగుమట్ల గ్రామం వినోబా నవోదయ కాలనీ లో గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా 6వ మహాసభలు సందర్భంగా వినోబా నవోదయ కాలనీలో జెండాను ఎగరవేసి బహిరంగ సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామీణ పేదల సంఘం జిల్లా కమిటీ సభ్యులు కల్తీ ఎర్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో వక్తలు మాట్లాడుతూ ప్రజల కోసం నిలబడి ప్రజల సమస్యలపై పోరాడే"గ్రామీణ పేదల సంఘం" ఉద్యమాలు అంటే ఖమ్మం పోరాటాల గుమ్మమని, ఈ బహిరంగ సభ చరిత్రలో ఒక మైలు రాయిగా నిలబడాలని అన్నారు. సుమారుగా ఉమ్మడి జిల్లా నుండి ఆరువేల మంది ప్రజలు పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేశారు. ప్రభుత్వాలు వేసిన ఎంగిలి మెతుకులకు ఆశపడి మన జీవితాలను మనమే ఆగం చేసుకోకూడదని, అలాగే ఈ ప్రభుత్వాలు పేదలను బిచ్చగాళ్లుల చూస్తున్నారని, కావున దీనిని ప్రజలందరూ గమనించాలని కోరారు. మనం వాళ్ళ కింద బానిసల బతుకునంత కాలం వారు ఇలాగనే మనలను అనగా తొక్కుతారని ఇప్పటికైనా కళ్ళు తెరిచి తిరగబడాలని పిలుపుని ్చారు. అధికారులు పాలకవర్గాలంతా ఒకటే ప్రజలను అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నారని, దున్నేవాడితే భూమి అని , మన సమస్యలను మనమే పరిష్కరించుకోవాలన్నారు. ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ పోయినప్పుడే మన జీవితాలు మారుతాయని కనుక ఈ దోపిడీ దారులు సమాజం పోవాలంటే నవ సమాజాన్ని సృష్టించుకోవాలని సూచించారు. ఎప్పటికైనా ఎన్నడికైనా ఈ ఎర్ర జెండా కిందనే మన బతుకులు మారి బంగారు భవిష్యత్తుకు దారులు తీస్తాయని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటాల స్ఫూర్తితో ఉద్యమించాలని దేశం విప్లవం కోసం ఎదురు చూస్తుందని ఆ విప్లమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ముందడుగు నడవాలని ఉద్యమ స్ఫూర్తితో పిలుపునిచ్చారు. భూ సంస్కరణ చట్టలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా అనుసరిస్తున్నారని రైతులకు, పేద ప్రజలకు అడవి హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వమని న్యాయస్థానాలు చెబుతుంటే ఇవ్వకుండా పైగా వారిపై దాడులు చేయించి ఫారెస్ట్ అధికారులు మరియు పోడు భూముల రైతుల మధ్య అగ్గి రాజేసి వివాదాలకు దారితీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల భూములు లాక్కోవడం వారిపై దాడులు చేయించడం శోచనీయమన్నారు. ఈ ప్రభుత్వాలు గొర్రెలు,మేకలు , బర్రెలు ఇస్తే సరిపోతుందా పేదలు, రైతుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ యస్. జతిన్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదరి డి.విజయేందర్ రావు, గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ యర్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నెబోయిన వెంకటాద్రి , రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలెబోయిన ముత్తయ్య, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బాణాల లక్ష్మణాచారి, గ్రామీణ పేదల సంఘం జిల్లా కన్వీనర్ కల్తీ రామచంద్రయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ షేక్ సోందుమియా, ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్తీ లెనిన్ తదితరులు ప్రసంగించారు. నవోదయ కళాకారులు విప్లవ గేయాలు,కోలాట బృందంతో విన్నూతనంగా ఆకట్టుకున్నారు.ఇంకా ఈ మహాసభలో ప్రజలు కార్యకర్తలు,అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

### పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న సీఎల్పీ నేత భట్టి


(ఖమ్మం(మధిర)-విజయంన్యూస్)

ఖమ్మం జిల్లా కేంద్రంలో కందగట్ల పంక్షన్ హాల్ నందు మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జల్లా సీతయ్య కోటేశ్వరమ్మ మనవడు, జల్లా రామకృష్ణ ప్రియాంక దంపతుల కుమారుడు ఉద్ధవ్ రామ్ మొదటి పుట్టినరోజు వేడుకలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టివిక్రమార్క పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, భద్రాచలం టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, మధిర పట్టణ బిసి సెల్ అధ్యక్షుడు బిట్రా ఉందదయ్య తదితరులు పాల్గొన్నారు.



### ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పొంగులేటి పర్యటన

-ఖమ్మం, సత్తుపల్లి, వేంసూరులో జరిగిన వివాహా వేడుకలకు హాజరు



(ఖమ్మం/భద్రాద్రికొత్తగూడెం-విజయంన్యూస్):

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా అశ్వారావుపేట మండలంలోని వినాయకపురంలో జరిగిన విగ్రహా ఆవిష్కరణ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విగ్రహా ఆవిష్కరణ అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉ ద్దేశించి మాట్లాడారు. అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దమ్మపేట మండలంలోని పెద్దగొల్లగూడెం, చిన్నగొల్లగూడెం, దమ్మపేట, మందాలపల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థికసాయాలను కూడా అందజేశారు. అదేవిధంగా ఖమ్మం, సత్తుపల్లి, వేంసూరు మండలాల్లోని పలు ప్రాంతాల్లో జరిగిన వివాహా వేడుకలకు హాజరైయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు ఏన్కూరు విద్యార్థులు




ఏన్కూర్ ,డిసెంబర్ 15 (విజయం న్యూస్)

ఈనెల 13 నుంచి 15 వరకు ఖమ్మంలో జరిగిన జిల్లా స్థాయి ప్రదర్శనలో ఏన్కూరు హై స్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతులు పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సమాచారం, కమ్యూనికేషన్స్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సిహెచ్. అక్షరదీపిక, కె.రవీంద్రులు తయారుచేసిన ఎ భూమ్ ఫర్ ఫార్మర్స్ (రైతులకు వరం) అను ప్రదర్శన ప్రథమ బహుమతి పొందింది. ఈనెల చివరిలో జరిగే రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఈ ప్రదర్శన ఎంపికయింది. దీనికి గైడ్ టీచరుగా సాగి సుజాత వ్యవహరించారు.విద్యార్థులను , గైడ్ టీచర్ ను ప్రధానోపాధ్యాయురాలు ఏ శైల, ఎంఈఓ జయరాజు అభినందించారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నరసింహారెడ్డి, ఇంచార్జ్ డిఇఓ సామినేని సత్యనారాయణ, డిఎస్ఓ సైదులు ప్రశంసా పత్రాన్ని అందజేశారు

### దశ దిన కర్మలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు.



అశ్వాపురం, డిసెంబర్ 15,(విజన్ న్యూస్)

మండలంలోని నెల్లిపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త లంక సత్యనారాయణ ఆరోగ్యం బాగాలేక కొన్ని రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. సత్యనారాయణ దశదినకర్మలకు గురువారం టీపీసీసీ సభ్యుడు బట్ట విజయ్ గాంధీ, ములుగు ఎమ్మెల్యే సీతక్క తనయుడు ధనసరి సూర్య, హాజరై లంక సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద్భంగా వారు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తమ ప్రగాఢ సానుభూతినీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, బీసీ సెల్ అధ్యక్షులు బచ్చు రమణ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు మచ్చ నరసింహారావు, మండల సీనియర్ నాయకులు తూము రాఘవులు ,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, బొల్లినేని సురేష్ , గజ్జి మనోజ్, మల్లెం కరణ్ కుమార్ , పర్శిక ఆది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, డిసెంబర్, 15:**

జిల్లాలో జనవరి 18 నుండి చేపట్టనున్న రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పకడ్బందీగా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడివో లు, వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 10 లక్షల మందికి పైగా కంటివెలుగు కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉచిత వైద్యం, అవసరమైన వారికి కళ్ళజోళ్ళు అందించడం జరుగుతుందన్నారు. ఇందుకై పటిష్ట కార్యాచరణ, సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో, వార్డుల్లో ఏ రోజు ఎక్కడ కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లు పై ప్రణాళిక సిద్ధం చేయాలని, వాటిని ముందస్తుగా విస్తృత ప్రచారం కల్పించి, ఆయా ప్రాంతాల ప్రజలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిడివో లు, మునిసిపల్ కమిషనర్లు, ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి కార్యాచరణ చేపట్టాలన్నారు. మునిసిపల్, గ్రామ పంచాయితీ ట్రాక్టర్ లు, వాహనాల్లో రికార్డేడ్ సమాచారం తో విస్తృత ప్రచారం చేయాలన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ సమావేశాల్లో కంటి వెలుగు కార్యక్రమ విజయవంతానికి చర్చ చేపట్టాలన్నారు. సోమవారం నుండి శుక్రవారం వరకు పనిదినాల్లో కార్యక్రమ 2నిర్వహణ ఉంటుందని ఆయన అన్నారు. కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణతో రోజువారి కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో కంటి వెలుగు శిబిరాల ఏర్పాట్లు చేయకూడదని ఆయన అన్నారు. శిబిరాల ఏర్పాటు స్థలం, వివరాలతో నివేదిక సమర్పించాలన్నారు. సబ్ సెంటర్ల మరమ్మత్తులకు నిధులు మంజూరయిన చోట పనులను వెంటనే ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎంపిడివో లు పనుల పూర్తికి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, కంటి వెలుగు నోడల్ అధికారి డా. రాంబాబు, ప్రాజెక్ట్ అధికారులు డా. సైదులు, డా. ప్రావీణ, డా. ప్రమీల, డా. సంధ్య, ఎంపీడీవోలు, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



**ఖమ్మం, డిసెంబర్ 15(విజయంన్యూస్):**

సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గ్రీనరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గ్రీనరీ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అగ్రిమెంటులో సూచించిన ప్రకారం గ్రీనరీ పనులు, మొక్కలు నాటడం చేయాలన్నారు. ప్లాన్ ప్రకారం ఏ ఏ మొక్కలు ఎక్కడ నాటాలో కలెక్టర్ పరిశీలించారు. గ్రీనరీకి సంబంధించి మొక్కలు చేరుకున్నట్లు ఆయన అన్నారు. నాటడం, సంరక్షణ చర్యలు చేపట్టడం చేయాలన్నారు. భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లిఫ్టుల ఏర్పాటు పూర్తయినట్లు ఆయన అన్నారు. మిగులు పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, ఏఇఇ విశ్వనాథ్, అధికారులు తదితరులు ఉన్నారు.

# మినీ జాతరకు ఏర్పాట్లు చేస్తాం


### మేడారంలో పూజారులు , అధికారులతో సమీక్ష.
### మనదేవతలకు మొక్కులు చెల్లింపు.
### ఐ టి డి ఎ పి ఓ అంకిత్.



**తాడ్వాయి డిసెంబర్ 15 (విజయం న్యూస్):-**

సమ్మక్క సారలమ్మ చిన్న జాతర వచ్చే ఫిబ్రవరి 1 నుంచి 4వ తేదీ వరకు జరగనుండడంతో జాతరకు వచ్చే భక్తులకు తగిన ఏర్పాట్లు చేస్తామని ఐటీడీఏ పీవో అంకిత్ అన్నారు. గురువారం పూజారులు అధికారులతో కలిసి మేడారంలోని ఐటీడీఏ అతిథి గృహంలో వివిధ శాఖలకు చెందిన అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన గిరిజన సంప్రదాయం ప్రకారం పూజారులు డోలు సన్నాయి, వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు పసుపు, కుంకుమ, సీరె, సారె, పూలు, పండ్లు సమర్పించారు. ఆయనను పూజారులు దేవాదాయశాఖ అధికారులు శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. జాతర పరిసరాలలో ఉన్న వ్యాపారస్తులను వారి ఇబ్బందులను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐటిడిఎ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమీక్షలో మాట్లాడుతూ గత చిన్న జాతరలో ఇబ్బందులు ఈసారి రాకుండా భక్తులకు త్రాగునీరు, మరుగుదొడ్లు, వైద్యం, విద్యుత్, రోడ్లు, పార్కింగ్ స్థలాలు, పారిశుధ్యం బట్టలు మార్చుకునే గదులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని దీనికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం జంపన్న వాగు దగ్గర స్నాన ఘట్టాలను బట్టలు మార్చుకునే గదులు, తలల నీలాలు సమర్పించే వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ వసంతరావు, డిఎంహెచ్వో అప్పయ్య, ఎంపీపీ గొంది వాణిశ్రీ ఇఒ రాజేంద్రం, పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, సర్పంచ్ చిడం బాబురావు, దేవాలయ శాఖ, పూజారులు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## కొండబాల రాజేశ్వరికి ఘన నివాళులు




**(ఖమ్మం(వైరా)-విజయంన్యూస్)**

వైరా మండలం కొండకుడిమ గ్రామంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు సతీమణి రాజేశ్వరి దశ దిన కార్యక్రమానికి ఖమ్మంజిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరైయ్యారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మంత్రి పువ్వాడ పీఏ చిరుమామిళ్ల రవి కిరణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, కార్పొరేటర్లు నాగండ్ల కోటి, కురాకుల వలరాజు, మాజి డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ, కుర్రా భాస్కర్ రావు, వీరు నాయక్, కొల్లు పద్మ, రవి కుమార్ తదితరులు.

# కొండబాల రాజేశ్వరికి నివాళులు అర్పించిన సీఎల్పి లీడర్ భట్టి

**(ఖమ్మం(వైరా)-విజయంన్యూస్)**





వైరా నియోజకవర్గ పరిధిలోని వైరా మండలం. కొండగూడెం నివాసి, మదిరి మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు సతీమణి, కొండబాల రాజేశ్వరి దశ దిన కర్మకు సీఎల్పి లీడర్ మల్లు బట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టీపీసీసీ వైరా నియోజకవర్గ ఇంచార్జ్ మాళోత్ రాందాస్ నాయక్ హాజరై రాజేశ్వరి కి పూలమాలలతో నివాళులు అర్పించారు. వీరితో పాటు టీపీసీసీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, వైరా టౌన్ ప్రెసిడెంట్ ఎదునూరి సీతరాములు, వైరా మండల ప్రెసిడెంట్ శీలం నర్సిరెడ్డి, దాసరి డానియల్, వైరా యూత్ కాంగ్రెస్ పమ్మి అశోక్, గుగులోత్ రాము, పుచ్చకాయల వీరభద్రం, ముడుముంతల గంగరాజు మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు..

### వెంకట్ రెడ్డి ని పరామర్శించిన సీఎల్పీ నేత భట్టి

మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం కమలాపురంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈల్వ వెంకట్ రెడ్డి ఆయన భార్య నాగమణిలు ప్రత్యర్థుల దాడిలో తీవ్ర గాయాల పాలై ఖమ్మం ప్రభుత్వా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క గురువారం రాత్రి ఆసుపత్రికి వెళ్లి వెంకటరెడ్డి దంపతులను పరామర్శించారు. దాడికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంఘటనపై సమగ్ర విచారణ జరిపించి దాడి చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ముదిగొండ పోలీసులను భట్టి విక్రమార్క ఆదేశించారు.

## రైతులకు గోద్రెజ్ మరింత సేవలందించాలి
### గుబ్బకుర్తిలో దుకాణాలను పరిశీలించిన కలెక్టర్



**ఖమ్మం, డిసెంబర్ 15(విజయంన్యూస్):**

గోద్రెజ్ వారిచే కొణిజేర్ల మండలం గుబ్బకుర్తి లో ఏర్పాటుచేసిన సమాధాన్ వన్ స్టాప్ సొల్యూషన్ ను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గోద్రెజ్ వారిచే రైతులకు అందించే సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు సంబంధించి అన్ని రకాల సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఎరువులు, డ్రిప్ పరికరాలు, వ్యవసాయ సేవలు, సలహాలు, పంట సేకరణ చేపడతారన్నారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రైతులను ఆయిల్ పామ్ పంటపై అవగాహన కల్పించాలని అన్నారు. ఆయిల్ పామ్ క్రొత్తగా నాటడం, సాగు నీటియాజమాన్యం, అంతర పంటలు, ఎరువుల యాజమాన్యం, తెగుళ్లు, ఆయిల్ పామ్ తోటల్లో గెలలు కోయడం పై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఆర్వోఎఫార్ పట్టా వున్న భూముల్లో ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం ఇస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వన్ స్టాప్ సొల్యూషన్ లో ఏర్పాటుచేసిన ఎరువులు, క్రిమిసంహారక మందులు, పరికరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోద్రెజ్ సమాధాన్ వన్ స్టాప్ సొల్యూషన్ ఆవరణలో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, గోద్రెజ్ సిఇఓ సౌగతని యోగి, మండల తహసీల్దార్ సైదులు, స్థానిక సర్పంచ్ రోషన్ బేగ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నోబుల్ హాట్ విత్తనాలు రైతులకు ఎంతో మేలు



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (విజయం న్యూస్):-**

నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించి అధిక దిగుబడులు పొందాలంటే తప్పకుండా నోబుల్ హాట్ కంపెనీ వారి నోబుల్ హాట్, సుప్రీమ్ హాట్, రాయల్ హాట్, విత్తనాలను వాడాలని నోబుల్ సీడ్స్, పిసిఎల్ హరి ప్రసాద్ రావు పేర్కొన్నారు. కన్నాయిగూడెం మండలం, లక్ష్మీపురం గ్రామంలో లో రైతు అగు వెంకటయ్య క్షేత్రం లో క్షేత్ర ప్రదర్శనను నిర్వహించారు ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి సుమారు 200 మంది వరకు రైతులు పాల్గొని వీక్షించారు ఈ సందర్భంగా నోబుల్ హాట్ డిస్ట్రిబ్యూటర్ వంశి సీడ్స్ అండ్ పెస్ట్ సైడ్స్ సావాయి రవి యాదవ్, వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, అగ్గు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నోబుల్ సీడ్స్ కంపెనీకి సంబంధించిన విత్తనాలను రైతు వేసుకున్నట్లయితే ప్రస్తుతం కాలంలో ఉన్నటువంటి పురుగు తెగుళ్లు వ్యాధుల నుండి ఉధృతిని తట్టుకునే శక్తి కేవలం నోబుల్ హాట్ సీడ్స్ కి సంబంధించిన విత్తనాలలో అదుపు చేయ అన్నారు తక్కువ పురుగుమందులను వచ్చు పిచికారి చేయడం తగ్గుతుందని అన్నారు అలాగే దిగుబడి కూడా ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం, రాజన్నపేట, వెంకట్రావు పల్లె, దేవదుల, మరియు తుపాకులగూడెం రైతులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును పార్లమెంట్ లో వెంటనే పెట్టాలి

**– కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజుకు వినతిపత్రం అందజేత**

**– ఎంపీ రవిచంద్ర ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన ఖమ్మం న్యాయవాదులు దిలీప్,శ్రీనివాసులు**



**()ఖమ్మం-విజయంన్యూస్)**

న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును పార్లమెంటులో వెంటనే ప్రవేశ పెట్టాలని కోరుతూ ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు తాళ్లూరి దిలీప్, కొండపల్లి శ్రీనివాసులు కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు ఢిల్లీలో గురువారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. దిలీప్, శ్రీనివాసులు మొదట ఎంపీ రవిచంద్రను కలిసి న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, రక్షణ చట్టం తీసుకు రావాల్సిన ఆవశ్యకత గురించి వివరించగా,ఆయన వెంటనే స్పందించి మంత్రి కిరణ్ రిజుజుతో ఫోన్లో మాట్లాడారు. ఆ తర్వాత ఎంపీతో పాటు న్యాయవాదులు మంత్రి నివాసానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. న్యాయవాదులు చెప్పిన విషయాన్ని మంత్రి కిరణ్ రిజుజు సావధానంగా విని తప్పకుండా పరిశీలిస్తామని హామీనిచ్చారు. న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లుపై చొరవ తీసుకుని మంత్రి రిజుజును కలిపించడానికి సహకరించిన ఎంపీ రవిచంద్రకు దిలీప్, శ్రీనివాసులు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ప్రజలు చైతన్యవంతం కావాలి...

## - మణుగూరు రోడ్ షోలో తీన్మార్ మల్లన్న...



**మణుగూరు డిసెంబర్ 14 (విజయం న్యూస్):**

తెలంగాణ ప్రజలు చైతన్యవంతం కావాలని రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పి కెసిఆర్ పాలనకు చమర గీతం పాడాలని తీన్మార్ మల్లన్న ఘాటుగా వ్యాఖ్యానించారు. బుధవారం జరిగిన మణుగూరు రోడ్ షోలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏం జరుగుతుందో ఎవరెవరు వచ్చి ఏ అధికారులను కలుస్తున్నారో ప్రజలందరికీ తెలియాలని ఆయన అన్నారు. ప్రజలు నోట్ల కోసం ఓట్లను అమ్ముకోవద్దని మహిళల ముందుకు పోవాలంటే కెసిఆర్ కూతురు కవిత ఒక్క అడుగు ముందుకేసి లిక్కర్ బాటిల్ పట్టుకొని ఢిల్లీ వెళ్లిందని ఆయన ఎద్దేవా చేశారు. పేదింటి ఆడపడుచులకైతే ఒక న్యాయమా..? కేసీఆర్ కూతురుకు మరో న్యాయమా..? అక్రమ మార్గంలో గద్దెనెక్కినోళ్లు పరిపాలన సాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలు విద్య వైద్యం సత్వర న్యాయం జరిగేలా కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రజలు వడ్లకు మద్దతు ధర అడుగుతుంటే కెసిఆర్ మాత్రం ఓట్లకు మద్దతు ధర అడుగుతున్నాడని అన్నారు. మన హక్కులు మనకి కావాలని ఉద్యోగులు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తే వారికి మెమోలు ఇచ్చే ప్రభుత్వం ఇదా..? అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఏం చేశారని తెలంగాణ ప్రజలను ఓట్లు అడుగుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో ఆయనకు ఓట్లు అడిగే నైతిక హక్కు ఆయనకు లేదని మళ్లీ రాష్ట్రంలో కెసిఆర్ పాలన వస్తే ఇంతకంటే దౌర్భాగ్య పాలన మరొక రాష్ట్రంలో ఉండదని దయచేసి తెలంగాణ ప్రజలు వారిచ్చే నోట్ల కోసం ఓట్లను అమ్ముకోవద్దని ఆయన మరోసారి మణుగూరు ప్రజలకు చేతులెత్తి నమస్కారం చేస్తున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# మున్సిపల్ కార్యాలయం పరిధిలో కుక్కల బెడద...




**మణుగూరు డిసెంబర్ 15 (విజయం న్యూస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోగల శివలింగాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి.. రోగాల బారిన పడిన ప్రజలు వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్ళగా, వెళ్ళినా రోగులపై కుక్కలు దాడి చేసి గాయపరిచిన సందర్భాలు చాలా ఉన్నాయి.. ఆస్పత్రికి వచ్చే దారిలో సైతం కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ వైద్యం కోసం వచ్చే ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. గతంలో 5 నెలల పాపా కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడగా, ఇదే విషయంపై మున్సిపల్ కమిషనర్ గారికి మెమోరడం ఇవ్వడం జరిగింది.. కానీ వారు ఒక విషయం చెప్పి చేతులు దులిపేసుకున్నారు. మేము కుక్కలను చంపకూడదని, అటువంటప్పుడు నివారణ చర్యలైన తీసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ఈ సమస్య ఆ ఒక్క ఏరియాలో కాదు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ఏరియాలోను ఇదే తంతు వైద్యం కోసం వచ్చే వారిని ఆస్పత్రిలో ఉంటున్న మరియు వీధిల్లో తిరుగుతు కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇకనైనా మునిసిపల్ అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు అనునిత్యం భయభ్రాంతులకు గురి చేస్తున్న కుక్కలపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా టౌన్ ప్రెసిడెంట్ కట్టా నారాయణమూర్తి విజ్ఞప్తి చేశారు.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

## సజావుగా కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు






(ఖమ్మం-విజయంన్యూస్)

పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో కొనసాగుతున్న సబ్- ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్ పురుష అభ్యర్థుల దేహదారుఢ్య, సామర్థ్య పరీక్షలు ఏడవ రోజు ప్రశాంతంగా కొనసాగాయి. పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పర్యవేక్షణలో ఈరోజు జరిగిన దేహధారుఢ్య పరీక్షలకు 1003 హజరు కాగా తుది పరీక్షలకు 613 అర్హత సాధించారు. ఈరోజు మొత్తం 1238 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 1003 మంది హజరైయ్యారు. అభ్యర్థుల అనారోగ్య కారణాలను చూపుతూ వైద్య ధ్రువీకరణపత్రాలు సమర్పించిన అభ్యర్థులను వైద్యుల పరిశీలన అనంతరం సదరు అభ్యర్థులకు రిక్రూట్మెంట్ బోర్డు ఇతర తేదీల్లో హాజరయ్యేందుకు అనుమతించారు. తొలుత అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, బయోమెట్రిక్, రిజిస్ట్రేషన్, రిస్ట్ బ్యాండ్ టాగింగ్, ఆర్ఎస్ఎస్ ఐడీ బిబ్ జాకెట్లను ధరింపజేశారు. ముందుగా 1600 మీటర్ల పరుగులో అర్హత సాధించిన అభ్యర్థులకు ఎత్తు కొలతలు, లాంగ్ జంప్, షాట్ పుట్ విభాగాల్లో పరీక్షలను నిర్వహించారు.ఉదయం ఎండ ప్రభావం వల్ల నిర్ణీత సమయంలో పరుగు పందెం పూర్తి చేయడం ఇబ్బంది గా వుంటుందనే అభిప్రాయంతో అభ్యర్థులు తెల్లవారుజామునే ఈవెంట్స్ లో పాల్గునేందుకు ఉత్సాహం చూపుతున్నారు.అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే వచ్చి క్యూలైన్లో టోకెన్ తీసుకొని పరుగు పందెం పాల్గుని లక్ష్యం వైపు ముందడుగు వేస్తున్నారు.

## డా.కూరపాటికి దక్కిన మరో ప్రతిష్టాత్మక పురస్కారం

### -రెడ్ క్రాస్ సొసైటీ నుండి డా. ప్రదీప్ కుమార్‌కు ఉత్తమ సేవా పతకం

**ఖమ్మంప్రతినిధి,డిసెంబర్ 15(విజయంన్యూస్)**






ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ కి ప్రతిష్టాత్మక మెడల్ అవకాశం దక్కింది.. నేరుగా గవర్నర్ చేతుల మీదగా ఆ అవార్డును అందుకున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సమావేశంలో డాక్టర్ కూరపాటి సేవా కార్యక్రమాలకు గాను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సౌందర్య రాజన్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న డాక్టర్ ప్రదీప్ కుమార్ అందుకున్నారు. ఖమ్మం జిల్లాలో కూరపాటి పిల్లల వైద్యశాలలో నాణ్యమైన వైద్య సేవలకు... సుమారు 300 మంది తలసేమియా చిన్నారులకు చేస్తున్న అత్యంత విలువైన సేవలకు.. .లాభాపేక్ష లేకుండా నిర్వహిస్తున్న విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకు గాను... డాక్టర్ కూరపాటికి అవార్డు దక్కడం పట్ల జిల్లాలోని రాజకీయ, సామాజిక, వైద్య రంగానికి చెందిన ప్రముఖులు, డాక్టర్ ప్రదీప్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు..

## అంబులెన్స్ వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేయొద్దు

### - ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: సీఐ అంజలి



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

అంబులెన్స్ వాహనాలు రోడ్లపై పార్కింగ్ చేయకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సిఐ అంజలి తెలిపారు. గురువారం అంబులెన్స్ వాహనాల ఓనర్లు, అంబులెన్స్ డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. రోగుల ప్రాణాలు కాపాడేందుకు అత్యవసర సమయాలలో ఉపయోగించే అంబులెన్స్ వాహనాలు నగరంలో పలు ప్రాంతాలలో రోడ్లపై పార్కింగ్ చేసి వెళ్లిపోతున్నారని, తద్వారా ప్రయాణికులకు ఇబ్బందులు ఎదుర్కోవడం వంటి సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అంబులెన్స్ డ్రైవర్లకు సూచించారు. అదేవిధంగా ఇటీవల జరిగిన అంబులెన్స్ ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని అతివేగంగా వెళ్లే అంబులెన్స్ వాహనాలు ప్రమాదాలకు గురికాకుండా డ్రైవర్లు తగిన జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా మద్యం అలవాటు వున్న వారిని అంబులెన్స్ వాహనాలు అప్పగించకుండా ఓనర్లు అప్రమత్తంగా వుండాలని సూచించారు. లోపల ఎమర్జెన్సీ పేషెంట్లు ఎవరూ లేకపోయినా డ్రైవర్లు సైరన్‌ను ఉపయోగిస్తూ..అంబులెన్స్‌లు సైరన్‌ను దుర్వినియోగం చేస్తున్నట్లు గుర్తించామని, అత్యవసర రోగులను తీసుకువెళ్లే అంబులెన్స్‌లకు ట్రాఫిక్ క్లియరెన్స్ సేవలు నిరంతరం వుంటుందని ట్రాఫిక్ సిఐ తెలిపారు.

## మణుగూరు మంద పడకల ఆసుపత్రి ఎదుట గర్భిణీ బంధువుల ఆందోళన...




**మణుగూరు సెప్టెంబర్ 14 విజయం న్యూస్):** నిండు గర్భిణీకి సరైన వైద్యం అంధక బిడ్డ తల్లి కడుపులోనే చనిపోయిందని గర్భిణీ ప్రాణాపాయం నుంచి బయటపడిందని మణుగూరు వంద పడకల ఆసుపత్రి ఎదుట ధర్నా చేపట్టి వైద్యులను నిలదీసి బుధవారం ఆందోళన కార్యక్రమం చేశారు.ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. చర్ల మండలం తెగడ గ్రామానికి చెందిన ఎస్ డి ముసాబి తొలి కాన్పు కోసం ఈ నెల 12న మణుగూరు వంద పడకల ఆసుపత్రిలో చేరింది కానీ ఈమెకు వైద్యులు సరైన సమయంలో వైద్యం అందించకపోవడంతో కాన్పుకు ముందే తల్లి కడుపులో ఉన్న బిడ్డ మృతి చెందిందనట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. మణుగూరులో సరైన వైద్యం అందుకే మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా ఫలితం దక్కలేదని ఆస్పత్రికి రాకముందే బేబీ మృతి చెందినట్లు అక్కడ వైద్యులు సూచించారు. దీంతో ఆగ్రహం చెందిన కుటుంబ సభ్యులు మణుగూరు ఆసుపత్రికి చేరుకొని అక్కడ వైద్యులతో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. సమాచారం తెలుసుకున్న మణుగూరు పోలీసులు సీఐ ముత్యం రమేష్, ఎస్ఐ రాజ్ కుమార్,లు కుటుంబ సభ్యులకు సర్దిచెప్పి ఆందోళన కార్యక్రమం విరమింప చేశారు.



## ఆర్టీసీని ఆదరించండి...

### ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలి...

### ఖమ్మం రీజనల్ మేనేజర్ ప్రభులత...



**మణుగూరు డిసెంబర్ 14 (విజయం న్యూస్):**

టి ఎస్ ఆర్ టి సి లో పనిచేసే ప్రతి ఒక్క ఉద్యోగి అంకితభావంతో పనిచేసి సంస్థను లాభాల పదంలో నడిపించే విధంగా కృషి చేయాలని ఖమ్మం రీజినల్ మేనేజర్ ప్రభులత సూచించారు. మణుగూరు డిపో రెండు రోజుల తనిఖీలో భాగంగా రెండవ రోజు బుధవారం డిపోలో వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా పనిచేసి సంస్థను అభివృద్ధి పథంలో నడపాలన్నారు. డిపోలో పల్లె వెలుగు బస్సులలో అత్యధికంగా ఇపీకే తెచ్చిన ఉద్యోగులు జి అనూష ,రాణి ,ఓంకార్ ఎక్స్ప్రెస్ విభాగంలో అత్యధిక ఈ పీకే తెచ్చిన కిరణ్ కుమార్ ,అజీజ్ ,ఎం నారాయణ అత్యధిక కేఎంపిఎల్ తెచ్చిన ఏ ఆర్ కృష్ణ బి .రాములు బి.ఎస్.రావులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

**కార్గో, బస్టాండ్ ను సందర్శించిన: రీజనల్ మేనేజర్...**

డిపోలో వివిధ విభాగాల వారితో సమీక్ష నిర్వహించిన అనంతరం రీజనల్ మేనేజర్ మణుగూరు కార్గో పాయింట్, బస్టాండ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కార్గో ఆదాయ వ్యయాలను కార్గో డిఎంఇ సైదులు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బస్టాండ్ ఆవరణలోజరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ టి స్వామి అసిస్టెంట్ మేనేజర్ కనకదుర్గ సూపరిండెంట్ సత్యనారాయణ , మూర్తి, సూపర్వైజర్లు జి.ఎన్ రావు కేఎస్ రావు సుధాకర్ కార్గో డిఎంఇ బి సైదులు డిఐ పి.వీ రెడ్డి బస్టాండ్ కంట్రోలర్ రాంబాబు కార్గో ఏజెంట్ రాంధన్ పాల్గొన్నారు.